అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

జూలపల్లిలో కురుస్తున్న వర్షం

జూలపల్లి : నేలవాలిన మక్క చేను

మంథనిలో కురుస్తున్న వర్షం

మంథని, మార్చి21: జిల్లాలో శుక్రవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. అకాల వర్షం రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే పంటలు పడించాడానికి అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆకాల వర్షం వలన మిర్చి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోవల్సిన పరిస్థితులు ఎర్పడ్డాయి. ఆకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జూలపల్లి, మార్చి 21 : మరోవైపు అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కల్గించింది. మండలంలో 3.400 ఎకరాల్లో మక్క పంట సాగు చేస్తున్నారు. అబ్బాపూర్, జూలపల్లి, వడ్కాపూర్, కోనరావుపేట, బాలరాజ్‌పల్లి తదితర గ్రామాల్లో రాళ్ల వర్షానికి తట్టుకోలేక నేల వాలాయి. పొట్ట దశలో ఉన్న వరి పంట రాళ్ల ధాటికి పూత రాలిపోయిందని రైతులు పేర్కొన్నారు. మామిడి తోటల్లో కాయలు నేల కూలాయి. పలుచోట్ల రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది

పెద్దపల్లి రూరల్, మార్చి21 : మండలంలోని నిట్టూరు, నిమ్మనపల్లి, ముత్తారం, ధర్మాబాద్ , హన్మంతునిపేట, రాంపల్లితో పాటు పలు గ్రామాల్లో రాళ్ల వర్షం కురిసింది. ఏకధాటిగా గంట పాటు కురిసిన వర్షం ప్రజలకు అనేక ఇబ్బందులు కల్గించింది. రాళ్ల వర్షానికి చేతికొచ్చిన వరి పంటలు అక్కడక్కడా నేలవాలిపోగా పంట చేతి కందే దశలో, పొట్ట దశలో ఉన్న పంటలు కొంతమేరకు నష్టపోగా సాగు నీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్న పంటపొలాలకు కొంత ఉపశమనం కలిగినట్లయింది. పలు గ్రామాల్లో గొలుసు దశకు వచ్చిన పొలాలు నేలవాలాయి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ధర్మారం,మార్చి21: మండలంలో శుక్రవారం అకాల వర్షానికి వరి పొలాలు దెబ్బతిన్నాయి. మామిడితోటల్లో కాయలు రాలాయి. నంది మేడారంలో పిడుగు పడడంతో రైతు కట్ట నర్సింగంకు చెందిన పాడి బర్రె మృతి చెందింది.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటు

మాట్లాడుతున్న పుట్ట మధు

- బడ్జెట్‌లో మంథనికి మొండిచెయి చూపిన మంత్రి
- ఇసుకదందా కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వీర్యం
- నిర్వాసితులకు పరిహారం ఇంకెప్పుడిస్తరు?
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, మార్చి 21: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. స్వయంగా తమకు అప్పు పుట్టడం లేదని.. తమను ఎవరూ నమ్మడంలేదంటూ రాష్ట్ర పరువు తీసేలా మాట్లాడడం సిగ్గుచేటని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథనిలోని రాజగృహలో శుక్రవారం ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా మంత్రి శ్రీధర్‌బాబు, ఆ కుటుంబానికి అవకాశం కల్పిస్తే.. ఈ నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చి.. బడ్జెట్‌లో మాత్రం నిధులు ఎందుకు కేటాయించలేదో చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత నియోజవర్గానికి మెడికల్ కళాశాల తీసుకెళ్తే.. మరీ మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, మెడికల్ కళాశాల తీసుకువస్తానని మంత్రి శ్రీధర్‌బాబు ప్రజలకు హామీఇచ్చారని గుర్తు చేశారు. పోతారం లిఫ్ట్‌తో ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందుతుందనే ఆలోచనతో గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు కూడా చేశామని గుర్తు చేశారు. కానీ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు పోతారం లిఫ్ట్ గురించి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరాన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేయకపోగా ఎకరం భూసేకరణ కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాలోచిత విధానాలతో గోదావరి, మానేరు పరీవాహక ప్రాంతాల్లో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. అనంతరం మంథని పట్టణంలోని రాజగృహలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 23న కరీంనగర్‌లో నిర్వహించే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశానికి సంబంధించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, ఊర వెంకటేశ్వర్‌రావు, శంకెసి రవీందర్, మాచీడి రాజుగౌడ్, కాయితీ సమ్మయ్య, గొబ్బూరి వంశీ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్

పెద్దపల్లి, మార్చి21: రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ఈనెల 22 నుంచి ఏప్రిల్ 5 వరకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. భూ వివాదాలపై ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవో గంగయ్య, సురేశ్, సర్వే ల్యాండ్ రికార్డు ఏడీ బీ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి అందించాలి

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశారోగలుకు మెరుగైన వైద్య సేలందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై సమీక్షించారు. రెండేళ్లుగా టీబీ కేసులు నమోదు కానీ గ్రామాల్లో పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టీబీ రహిత గ్రామాలను ప్రకటించాలని స్పష్టం చేశారు. ఎన్‌సీడీ సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్‌లో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని తెలిపారు. పరీక్ష నమూనాలు టీ –హబ్‌కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్ మోడల్ స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

గంటన్నర ఆలస్యంగా ఇళ్లకు చేరిన చిన్నారులు

అంతర్గాం, మార్చి 21: మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఎప్పటిలాగే శుక్రవారం పాఠశాల ముగిసాక పిల్లలను గమ్యస్థానాలకు చేర్చేందుకు తీసుకవెళ్తున్న ఆర్టీసీ బస్సు రామగుండం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ వద్ద ప్రధాన రాజీవ్ రహదారిపై హఠాత్తుగా బస్సు టైరు పంచర్ అయింది. గమనించిన డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. దీనితో గోదావరిఖని ఆర్టీసీ డిపో నుంచి మరో ఆర్టీసీ బస్సు సంఘటన స్థలంకు వచ్చేంతవరకు పిల్లలంతా ప్రధాన రోడ్డుపైనే గంటపాటు ఎండలో పడిగాపులు కాయల్సి వచ్చింది. ఐతే గోదావరిఖనిలోని బస్సు పాయింట్ల వద్ద పిల్లల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. గంటన్నర ఆలస్యంగా పిల్లలు గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఐతే ప్రతి రోజూ ఆలస్యంగా బస్సు వస్తుండటంతో శుక్రవారం కూడా అదే సమస్యగా భావించారు. కానీ, గంట దాటినా పిల్లల బస్సు రాకపోవడంతో తల్లిదండ్రులు ఆరా తీయగా, మార్గమధ్యంలో బస్సు టైర్ పంచర్ అయ్యిందన్న విషయం తెలుసుకొని హైరానా పడ్డారు. మొత్తానికి మరో బస్సులో పిల్లలను ఇళ్లకు చేర్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని కొనసాగించాలి

పెద్దపల్లి టౌన్, మార్చి21: కేంద్రప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని కొనసాగించాలని, ఆశ వర్కర్లకు కనీస వేతనంగా రూ.18వేలు చెల్లించాలని, పెన్షన్ స్కీం వర్తింపజేయాలని ఆశ వర్కర్ల సంఘం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇక్కడ ఆశ వర్కర్ల సంఘం నాయకులు జ్యోతి, లత, రేణుక, స్వప్న, మమత, మాలతి, వెంకటేశ్వరి, సునీత, రాజేశ్వరి ఉన్నారు.

అమృత్ భారత్ పనుల పరిశీలన

జ్యోతినగర్(రామగుండం), మార్చి 21: రామగుండం రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ కింద చేపడుతున్న ఆధునీకరణ అభివృద్ధి పనులను సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ శుక్రవారం పరిశీలించారు. ఎక్స్‌లేటర్, ప్లాంటు ఫారం, విశ్రాంతి గదుల పార్కు, డీవై ఎస్ఎస్ కార్యాలయం, ఇతర నిర్మాణాలను తనిఖీతో పరిశీలించిన జీఎం పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రామగుండం రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచీ సెక్రటరీ స్వామి , డివిజనల్ రైల్వేస్ యాజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు అనుమాస శ్రీనివాస్, బీజేపీ రామగుండం నియోకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, ఫైట్‌ఫర్ బెటర్ సోసైటీ అధ్య క్షుడు మద్దెల దినేశ్ వేరువేరుగా జీఎంలు వినతి పత్రాలు అందజేశారు. మెరుగై వైద్య చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు రెఫర్, కార్మికుల కుటుంబాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా, ఏసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, కాలనీలో కొతల బెడద నివారణ, రామగుండం, కుందనపల్లి రైల్వేగేట్ గేట్ వద్ద ఫ్లైవర్ బ్రిడ్జి లేదా అండర్ పాస్ నిర్మాణం, భాగ్యనగర్ రైలు తర్వాత సికింద్రాబాద్ వెళ్లేందుకు నూతన రైలు ఏర్పాటు, నవజీవన్, హామ్‌సఫర్, తమిళనాడు, జైపూర్, దక్షణ్ రైళ్లను రామగుండం స్టేషన్‌లో నిలుపుదల చేయాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్ఎం భరత్‌దేశ్‌కుమార్ జైన్, స్టేషన్ మాస్టర్ మీనా, ఏడీఎఎన్ఈ మల్లికార్జున్ రావు, సీనియర్ డీఈఎన్ ఎస్ఈ వామన మూర్తి, ఆర్‌పీఎఫ్ సీఐ సురేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

సౌకర్యాలు కల్పించాలని వినతి

ఓదెల, మార్చి 21: పొత్కపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆ గ్రామ నాయకులు శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణకుమార్ జైన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరారు. ఇక్కడ ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మండల పరిషత్ మాజీ వైస్ఎంపీపీ అంబాల కొమురయ్య, రెడ్డి రజనీకాంత్‌గౌడ్, మేకల అనిల్, వేణు తదితరులు ఉన్నారు.

'మారుపేర్ల' సమస్యలు పరిష్కరించండి

గోదావరిఖని, మార్చి 21: సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులకు పరిష్కారం చూపాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు బాధితులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో ఎన్నో ఎళ్లుగా పెండింగ్‌లో ఉంటున్న మారుపేర్ల సమస్యపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడి తమ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో జరిగిన సింగరేణి సీఎండీ స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో తమ సమస్యపై కమిటీ ఏర్పాటుకు పేర్కొనడం సంతోకరమని, త్వరగా పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీని కోరారు. బాధితులు వంగ సంతోష్, కొమరమ్మ, తిరుమల, శ్రీనివాస్, పొన్నం వెంకటేశ్, ఆవుల రవి, డీష్‌బాబు, ఏర్ల రాజయ్య, రవికుమార్, పుట్ట సత్యం, శ్రావణ్‌గౌడ్, రామిళ్ల సందీప్ ఉన్నారు.

రాములోరికి తలంబ్రాలు పంపిణీ

జ్యోతినగర్, మార్చి 21: భద్రాచలంలోని శ్రీ సీతారాముల కల్యాణానికి ఎన్టీపీసీలోని శ్రీ సీతారామ సేవాసమితి సభ్యులు కోటి తలంబ్రాల ఒలిచే కార్యక్రమంలో భాగంగా ఒడ్లను ఒలిచిన తలంబ్రాలను శుక్రవారం భద్రచాలంకు తరలించే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏటా సీతారామ సేవాసమితి తరుపున మహిళలు గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించి తమ రామ భక్తిని చాటుకోవడంపై అదృష్టంగా భావిస్తున్నారు. ఇక్కడ సభ్యులు చంద్రకళ, కంది సుజాత, కొండు రమాదేవి, జనగామ రాజేశ్వరి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి21: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) హైదరాబాద్‌లో 2025 –26 విద్యా సంవత్సరం 60 సీట్లకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు విద్యా సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు కాల వ్యవధి మూడేళ్లు(ఆరు సెమిస్టర్లు) అని, 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వచ్చే నెల మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు హిమజా కుమార్ ఓఎస్డీ సెల్ నంబర్ 9030079242లో సంప్రదించాలని సూచించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

జ్యోతినగర్(రామగుండం), మార్చి 21: రామగుండం రైల్వేస్టేషన్ మధ్య పెద్దంపేట రైల్వేగేట్ వద్ద గురువారం రాత్రి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతుని తల నుజ్జునుజ్జవడంతో ముఖం కనిపించడం లేదు. మృతుడి వయస్సు 35–45 ఏళల మధ్య ఉంటుంది. నలుపు జీన్స్ ప్యాంటు, బ్లూకలర్ షర్ట్ ధరించి కలిగి ఉన్నాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి కేసునమోదు చేసుకోని మృత దేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖాన మార్చరీకి తరలించి భద్రపరిచారు. మృతుని ఆచూకి తెలిసిన వారు 9949304574, 87126 58604 సెల్ నెంబర్‌లకు సమాచారం అందించాలని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలపై ఆరా

ముత్తారం, మార్చి 21: మండలంలోని హరిపురం, ముత్తారం, అడవిశ్రీరాంపూర్ గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు మరోసారి పరిశీలించారు. ఈ నెల 19న సీసీ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించగా సీసీ రోడ్ల నిర్మాణాలపై ఓ గ్రామంలో నాణ్యత లేదని నమస్తేలో ప్రచురించగా, స్పం దించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు పలు గ్రామాల్లో మరోసారి రోడ్లను పరిశీలించారు. కాగా మండలంలో గతంలో సీసీ రోడ్లు నిర్మించి సంవంత్సరాలు గడిచిన నేటి వరకు ఇరువైపుల మట్టిని పోయకుండా వదిలేసిన సీసీ రోడ్లు చాలనే ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గతంలో నిర్మించిన రోడ్లను పరిశీలించి కాంట్రాక్టర్ల పై, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జేఎన్‌టీయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్

రామగిరి, మార్చి 21: జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ వేడుకలు నిర్వహించారు. సింగరేణి ఏజీఎం ఎర్రన్న, రెస్క్యూ జీఎం కే.శ్రీనివాసరెడ్డి వేడుకలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న యువతీ, యువకులకు అభినందనలు తెలిపారు. యువత క్రమశిక్షణతో లక్ష్యం ఏర్పర్చుకొని కష్టపడితే అనుకున్నది సాధిస్తారన్నారు. అనంతరం జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి ఎంపీడీవో శైలజ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి వెంకట్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ కేడెట్లు, ఎన్‌వైకే వలంటీర్లు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

పెద్దపల్లి, మార్చి 21: జిల్లాలో ఈనెల 31లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్ సూచించారు. శుక్రవారం ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష వీసీలో పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించిన వారికి క్రమబద్ధీకరణ మంజూరు పత్రాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ల్ఆర్ఎస్ పూర్తి ఫీజుతో పాటు ప్రో – రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను ఈనె 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవె న్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి సూచి ంచారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లాలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళ్లను కలెక్టర్ వివరించారు. వీసీలో మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల సత్తా..

పెద్దపల్లి కమాన్, మార్చి 21 : శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన 1వ, 3వ, 5వ సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వాసాల ఇందూజ (9.36–బీఎస్సీ), హర్షిత (9.15–బీఎస్సీ), సహజ (9.11–బీకామ్), సుమేరు అంజుమ్ (9.11–బీబీఏ), శివరామకృష్ణ (8.9–బీకామ్), శిరీష (8.9–బీఎస్సీ), శ్రీవాణి (8.86–బీఎస్సీ), అభినయ (8.83–బీఎస్సీ), లతిఫా అంజుమ్ (8.81–బీఎస్సీ), తన్వీర్ (8.8 బీఎస్సీ) సాధించినట్లు ఆయన వివరించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాంచందర్ అభినందించారు.

గాయత్రి విద్యార్థుల ప్రతిభ..

డిగ్రీ ఫలితాల్లో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. కుడిది స్వర్ణశీల (9.2), పొన్నం అక్షయ (9.06), ఎల్లంకి వైష్ణవి (9.0), పులిపాక సంతోషిని (9.18), సమీనా (9.06), తలారి సహస్ర (9.0), జాపతి అక్షయ (9.0), సందనవేణి మనీషా (9.0), కల్లపల్లి అక్షిత (9.0) సాధించినట్లు వివరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం, మార్చి 21; మండలంలో ఖమ్మంపల్లి గ్రామశివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున ముత్తారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఖమ్మంపల్లి గ్రామశివారులో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఆస్తి పన్ను చెల్లింపు

పెద్దపల్లి, మార్చి21: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం ఆస్తి పన్ను రూ. 10,23,352, పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ కార్యాలయ ఆస్తి పన్ను రూ. 6,22,380 చెల్లించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఆస్తి పన్నుకు సంబంధించిన చెక్కును ఏవో శ్రీనివాస్, ఆర్టీవో కార్యాలయ ఆస్తి పన్నుకు సంబంధించిన చెక్కును ఆర్టీవో గంగయ్య మున్సిపల్ మేనేజర్ కట్ట శివప్రసాద్‌కు శుక్రవారం అందించారని తెలిపారు. పట్టణ ప్రజలు ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలని కమిషనర్ కోరారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT PEDDAPALLI.
IA No. 209 of 2024
in
OS No. 173 of 2013.
Between:
J Srinivas.
...Petitioner/Plaintiff.
//And //
1. J Bharathi and others.
...Respondents/Defendants.
2. J Ramu and others.
...Respondents/Proposed Defendant No.10, 11, 12 & 13.
To,
Jakkam Ramu, S/o. late Bapu, 38 Yrs, Occ: Private Employee, R/o. H. No. 2-1-233/A, Pragathi Nagar, Post. Peddapalli.
Whereas the above named petitioner/plaintiff has made an application under O. I, R. 10 of CPC to this Court. You are hereby required to answer the same and to appear before this Court by per-son or through a pleader duly instructed on the 28th day of March. 2025 at 10:30 AM to show cause against the above applica-tion. Failing which in the said application will herd and deter-mined in your absence.
// BY ORDER OF THE COURT //
NDH: 28.03.2025.
Sd/- R. SURESH BABU, Advocate
H.No.2-4-125, Bharathnagar
Post Peddapalli Cell: 9959599911

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, smt. Kampelli Swapna, w/o Kampelli Thirupathi, Age: 37, occ: Business, H.No. 1–84/2, Kannala (V), Palakurthy (M), Peddapalli (D), All that part and parcel of open plot in sy.no. 46/A, 46/B, 46/C, Plot No. 109 (part) an extent of 120.66 sq.yard eq to 100.88 sq.meters, situated at Rangampalli Revenue village (code no. 2016016), Municipality Peddapalli Mandal & Dist within Registration district Karimnagar, Sub Dist Peddapalli, bounded by, లో కల ఈ హద్దులు.
North: plot no. 108 of Raj Mohammad
South: plot no. 109 (part) of Panga Rajitha
East: Land of Kasu Shiva Prathap Reddy and Brothers
West: 18'' Feet wide plot Road
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిరాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★శ్రీ ఆగస్త్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. అడ్రస్: చైతన్య యువజన సంఘం, భగత్‌నగర్, KNR. ఇంటర్వ్యూ తేది: 23-3-25 న, Cell: 89777 35985/89777 35989.
NTK-0000
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ